క్లుప్తంగా

నేడు శివాజీ మహరాజ్ శోభాయాత్ర

బండ్లగూడ: శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమగిరినగర్ ఫేజ్–2లో ఆదివారం శోభాయాత్ర, బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు ఉదయ్ తెలిపారు. ఈ మేరకు బండ్లగూడ జాగీరు మేయర్ మహేందర్‌గౌడ్‌కు, కార్పొరేటర్ పద్మావతి పాండు, మాలతి నాగరాజుతో పాటు ముఖ్య నాయకులకు ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో మనోజ్‌కుమార్, చంద్రశేఖర్, సునీల్, రాధాకృష్ణ, ప్రవీణ్, గణేష్, రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి భూమి పూజ



ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న శేఖర్‌ముదిరాజ్

బండ్లగూడ: మానవుడి మనుగడకు దైవ చింతన ఎంతో ముఖ్యమని కిస్మత్‌పూర్ శ్రీకృష్ణ దేవాలయం కమిటీ చైర్మన్ నీరుడు శేఖర్‌ముదిరాజ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ఆలయ ఆవరణలో నూతన శివాలయం నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులతో ఆలయం నిర్మిస్తామని, అందుకోసం ప్రజలు సైతం సహకారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో లంకల సంగారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో భవానికి గోల్డ్ మెడల్



మెడల్ అందుకుంటున్న భవాని

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాళీమందిర్‌కు చెందిన మైలవరపు భవాని పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ నెల 16 నుంచి 17 వరకు హర్యానాలో నిర్వహించిన 4వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్–2023 పోటీల్లో ఆమె పాల్గొంది. 1500 మీటర్ల విభాగంలో ఆమె గోల్డ్ మెడల్ సాధించింది.

దేవాలయంలో షెడ్ నిర్మాణానికి దాతల విరాళం

మైలార్‌దేవ్‌పల్లి: దేవాలయాల అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని కాటేదాన్ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. ప్రతి శనివారం దేవాలయంలో చేపడుతున్న అన్నదాన కార్యక్రమంలో భక్తులు రోడ్డుపైనే భోజనం చేస్తున్నారు. దీంతో షెడ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందుకోసం రూ.15 లక్షల ఖర్చు అవుతుందని, దాతలు సహాయం చేయాలని వారు కోరారు. శీలం కవితావెంకటరెడ్డి దంపతులు రూ.50 వేలు, చెరుకు లలిత, చెరుకు కవితాలింగం రూ.21 వేలు, పులిజాల చందు కవిత దంపతులు రూ.17,150 అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు దాతలను సన్మానించారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో యాగశాల ప్రారంభం

చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజా పూల్‌బాగ్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన యాగశాలను చాంద్రాయణగుట్ట నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి ముప్పిడి సీతారాంరెడ్డి శనివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆలయ అర్చకులు కందాల మోహనాచార్యుల మంత్రోచ్చరణల నడుమ ఆలయ కమిటీ చైర్మన్ బాశెట్టి లెనిన్ బాబు, దాతలు ప్రభాకర్, రాణి దంపతులు యాగశాలను రిబ్బన్ కట్ చేశారు. అనంతరం దివంగత బురుగు అల్వాలు జ్ఞాపకార్థం భార్య బురుగు చంద్రకళ, కుమారుడు ప్రభాకర్, రాణి దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో లాల్‌దర్వాజా ఆలయ ఫోర్‌మెన్ కమిటీ అధ్యక్షుడు శివకుమార్‌యాదవ్, ఈఓ నోముల శ్రీనివాస్, ధర్మకర్తలు సరాబు లక్ష్మణ్ గుప్తా, లింగాల యాదగిరి, కె.శారద, పట్లూరి వేంకటేశ్వర్ రావు, బి.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



పెద్ద గోల్కొండలోని భగీరథ శివాలయంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



భక్తులతో కిటకిటలాడుతున్న పుప్పాలగూడ కాశీ విశ్వేశ్వరాలయం

త్రినేత్రుడికి ఘన పూజలు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం శైవాలయాల్లో వేడుకలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే శివ దర్శనం కోసం భక్తులు ఆలయాలకు పోటెత్తారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రిపూట భక్తులు జాగరణ చేసేందుకు పలు ఆలయాల్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

– రాజేంద్రనగర్



రాంబాగ్ దేవాలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ సంగీతాగౌరీశంకర్ దంపతులు



అత్తాపూర్ ఉమామహేశ్వరి ఆలయంలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి



ప్రశాంత్‌నగర్‌లోని శివాలయంలో భక్తుల సందడి

ఖదీర్ కుటుంబానికి మజ్లిస్ అండ: ఎమ్మెల్యే

గోల్కొండ: మైనార్టీల పట్ల పోలీసులు క్రూరంగా, అత్యంత కిరాతకంగా ప్రవర్తిస్తున్నారని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. పోలీసుల తీవ్ర హింసల వల్లే తమ కుటుంబ పెద్ద మహ్మద్ అబ్దుల్ ఖదీర్ ప్రాణాలు కోల్పోయాడని మృతుడి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే ముందు మొరపెట్టుకున్నారు. శనివారం ఎమ్మెల్యే మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి తాము వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెక్కాడితే కానీ డొక్కాడని ఖదీర్‌ను పట్టుకుని చేయని దొంగతనానికి ఒప్పుకుని తన కాగితాలపై సంతకం పెట్టాలంటూ పోలీసులు ఖదీర్‌ను విచక్షణారహితంగా కొట్టి, క్రూరంగా హింసించారన్నారు. పోలీసు ఉన్నతాధికారులు మాత్రం ఖదీర్‌పై చిత్రహింసలకు పాల్పడిన పోలీసులు నామమాత్రంగా బదిలీలు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. ఖదీర్ మృతికి బాధ్యులైన పోలీసులను ఉద్యోగాల నుంచి తొలగించి వారిపై హత్యా నేరాన్ని మోపుతూ కేసులు పెట్టాలన్నారు.



మృతుడు ఖదీర్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

దేశవ్యాప్తంగా బీఆర్‌ఎస్‌కు ఆదరణ: నందకిశోర్

అబిడ్స్: సీఎం కేసీఆర్‌కు తెలంగాణ తరహాలోనే దేశవ్యాప్తంగా ఆదరణ లభిస్తుందని రాష్ట్ర బీఆర్‌ఎస్ నాయకుడు నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. గంగపుత్రా సమాజ్, జనతా జనార్దన్ సమితికి చెందిన దాదాపు 300 మంది శనివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నందకిశోర్ వ్యాస్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రభుత్వ ప్రగతి, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్నివర్గాల వారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గోషామహల్‌తో పాటు రాష్ట్ర నలుమూలలా బీఆర్‌ఎస్ విజయం సాధిస్తుందన్నారు. మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు ఆనంద్‌కుమార్‌గౌడ్, పరమేశ్వరీ సింగ్, సంతోష్‌గుప్తా, ఆల పురుషోత్తమ్, ఆనంద్‌సింగ్, అనిత, శంకర్‌సింగ్ జమేదార్, పప్పుమాత్రే, కోటి శైలేష్ కురుమ, శ్రీను గౌడ్, ప్రదీప్‌రాజ్, రవికుమార్, పుష్ప, టింకు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నందకిశోర్ వ్యాస్ బిలాల్

శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతర కృషి



నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డీసీపీ సాయి చైతన్య

చార్మినార్: ఇప్పటి వరకు డబీర్‌పురాలో ఉన్న మీర్‌చౌక్ ఏసీపీ కార్యాలయం పురానీహవేలీ డీసీపీ కార్యాలయం పక్కకు మారింది. ప్రస్తుతం మీర్‌చౌక్ ఏసీపీ డివిజన్ పరిధిలో మీర్‌చౌక్, రెయిన్‌బజార్, భవానీనగర్ పోలీసు స్టేషన్లున్నాయి. ఇప్పటి వరకు మీర్‌చౌక్‌లో ఉన్న మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్ ఇక నుంచి ఛత్రినాక ఏసీపీ పరిధిలోకి వెళ్లగా.. డబీర్‌పురా పీఎస్ మలక్‌పేట్ ఏసీపీ పరిధిలోకి వెళ్లింది. డబీర్‌పురాకు మలక్‌పేట్ ఏసీపీ కార్యాలయం రానుంది. కొత్తగా ఏర్పాటు చేసిన మీర్‌చౌక్ ఏసీపీ కార్యాలయాన్ని దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య ప్రారంభించారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: డీసీపీ..

పాతబస్తీలో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నామని డీసీపీ సాయి చైతన్య అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించడానికి ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరించనున్నామన్నారు. పోలీసు అధికారులు స్థానిక ప్రజల సహకారంతో ఆయా ప్రాంతాల్లో శాంతి సామరస్యానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం అదనపు డీసీపీ ఆనంద్, మీర్‌చౌక్ ఏసీపీ దామోదర్‌రెడ్డి, మీర్‌చౌక్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, రెయిన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌కుమార్, భవానీనగర్ ఇన్‌స్పెక్టర్ అంజద్ అలీ పాల్గొన్నారు.

ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ

రాజేంద్రనగర్: ఇంటి తాళాలు పగులగొట్టి 12 తులాల బంగారు ఆభరణాలతో పాటు వెండి వస్తువులు, రూ.4 లక్షల నగదు దోచుకెళ్లిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. కిస్మత్‌పూర్ ఓంనగర్ ప్రాంతానికి చెందిన పి.రాజేశ్వర్, కల్పన భార్యాభర్తలు. కల్పన ఈ నెల 15వ తేదీన ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి నర్కూడ ప్రాంతంలోని ఆమె పుట్టింటికి వెళ్లింది. శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో స్థానికులు కల్పనకు ఫోన్ చేసి గేట్‌కు తాళం వేసి ఉందని, ఇంటి డోర్ మాత్రం తెరిచి ఉందని చెప్పారు. దీంతో కల్పన తన సోదరుడితో కలిసి నివాసానికి చేరుకుంది. లోపలికి వెళ్లి చూడగా అల్మారాలో భద్రపరిచిన 12 తులాల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నాలుగు లక్షల రూపాయల నగదు కనిపించలేదు. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా రాజేంద్రనగర్ ఏసీపీ గంగాధర్, ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు ఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. ఓంనగర్‌తో పాటు ప్రధాన రహదారిపై ఉన్న సీసీ కెమెరాల పుటేజీ పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్

సర్టిఫికెట్ల ప్రదానం

అబిడ్స్: మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన వారికి కాంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీమ్ నిర్మూలన సంస్థ అధ్యక్షుడు స్థితప్రజ్ఞ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. హైదరాబాద్ జిల్లా టీఎన్జీఓస్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ ఆధ్వర్యంలో జరిగిన మెగా రక్తదాన శిబిరంలో దాదాపు 700 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ వారి సర్టిఫికెట్లు ప్రదానం చేసి ప్రసంగించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆయన అన్నారు. డాక్టర్ ముజీబ్ హుస్సేని మానవతా దృక్పథంతో ఒక సామాజిక కార్యక్రమం చేపట్టడం ఎంతో గొప్పదని అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తాం

గచ్చిబౌలి: జనాభా ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి, కొండాపూర్ డివిజన్ కోఆర్డినేటర్ మారబోయిన రఘునాథ్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో రాఘవేంద్రనగర్ కాలనీలో శనివారం శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ పిలుపు మేరకు 11000 శక్తి కేంద్రాలలో కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బా నవతారెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, జయరామ్ యాదవ్, వినీత సింగ్, పవన్, సుచిత్ర, సంధ్య, పుల్లారెడ్డి, సురేందర్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

గోపన్‌పల్లిలో అదృశ్యం.. బెంగళూరులో ప్రత్యక్షం



ముగ్గురు పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించిన గచ్చిబౌలి పోలీసులు

గచ్చిబౌలి: గోపన్‌పల్లిలో అదృశ్యమైన ముగ్గురు పిల్లలను బెంగళూర్‌లో ఉన్నట్లు కనుగొన్న గచ్చిబౌలి పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చడంతో మిస్సింగ్ కేసు సుఖాంతమైంది. గచ్చిబౌలి సీఐ గోనె సురేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. లింగంపల్లిలోని విద్యానికేతన్‌లో 8వ తరగతి చదివే కె.అభిరామ్(14), నాల్గవ తరగతి చదివే బీబీ నజ్మీన్(13) గోపన్‌పల్లిలో ట్యూషన్‌కు వెళుతుంటారు. బెంగళూర్‌లో 7వ తరగతి చదివి గోపన్‌పల్లికి వచ్చిన పి.చరణ్(14) పరిచయం అయ్యాడు. బెంగళూర్ సిటీ బాగుంటుందని చెప్పడంతో ముగ్గురు ఇంట్లో చెప్పకుండా వెళ్లారు. ఈ నెల 15వ తేదీ సాయంత్రం 4 గంటలకు ట్యూషన్ నుంచి ఆటోలో నేరుగా లంగర్‌హౌస్‌కు వెళ్లారు. అక్కడి నుంచి కర్నాటక బస్సులో యాదగిరి వెళ్లి యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బెంగళూర్‌కు వెళ్లారు. చరణ్ స్నేహితుడు రితిక్ వద్దకు వెళ్లారు. నజీమ్‌న్ తండ్రి ముక్రా అలం ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు చరణ్ ద్వారా బెంగళూర్‌కు వెళ్లే అవకాశం ఉందని భావించారు. బెంగళూర్‌కు వెళ్లిన పోలీసులు మెజిస్టిక్ సిటీ ఏరియాలో ముగ్గురు పిల్లలను అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తీసుకొచ్చి శనివారం తల్లిదండ్రులకు అప్పగించారు. బెంగళూర్ సిటీ బాగుంటుదని చూసేందుకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

నేడు జూబిలీ ఏక్‌తా యాత్ర

గోల్కొండ: నేడు జూబిలీ ఏక్‌తా యాత్ర నిర్వహిస్తున్నామని బీజేపీ నాయకురాలు డాక్టర్ పద్మ వీరపనేని తెలిపారు. శనివారం ఆమె షేక్‌పేట్ నాలా బస్టాప్ వద్ద గల శివాజీ విగ్రహం వద్ద మాట్లాడారు. చలో మిలేంగే పేరున షేక్‌పేట్ శివాజీ విగ్రహం నుంచి ఈ యాత్ర ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు. బీజేపీతోపాటు బీజేపీ వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు ఇందులో పాల్గొంటున్నారని ఆమె పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

బండ్లగూడ: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్ వినాయక్‌నగర్ కాలనీలో జలమండలి అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నూతన తాగునీటి పైపులైన్ల గురించి అధికారులతో చర్చించారు. కొంత కాలంగా డ్రైనేజీలు జామ్ కావడంతో వాటిని సిబ్బందితో శుభ్రం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు నూతన పైపులైన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటామని ఆయన సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి పైపులైన్ గురించి అధికారులతో చర్చిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

మైలార్‌దేవ్‌పల్లి: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సివిల్ సప్‌లై అధికారులు, మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ పెండెం మధు తెలిపిన వివరాల మేరకు.. శుక్రవారం రాత్రి వట్టెపల్లి ప్రాంతంలో గుజరాత్‌కు చెందిన జీజే25 యూ7658 నెంబర్ గల లారీలో 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుజరాత్‌కు తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అధికారులతో కలిసి దాడి చేసి లారీని సీజ్ చేశారు. వట్టెపల్లికి చెందిన సల్మాన్(25) కొంత కాలంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో రేషన్ బియ్యం సేకరించి మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక రాష్ట్రాల్లో విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో అతడు 35 క్వింటాళ్ల బియ్యం గుజరాత్ తీసుకెళ్తుండగా పోలీసులు లారీని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

కేసరి కుస్తీ పోటీలు ప్రారంభం



గోల్కొండ: మల్లయోధులను ప్రోత్సహించేందుకే దశాబ్ద కాలంగా కుస్తీ పోటీలను నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర నాయకుడు దేవర శ్రీనివాస్ అన్నారు. శనివారం గుడిమల్కాపూర్ తాళ్లగడ్డ స్టేడియంలో ఛత్రపతి శివాజీ కేసరి దేవర కరుణాకర్ మెమోరియల్ కుస్తీ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. హిందూ వాహిని ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలను ఆయన ప్రారంభించారు. జూనియర్, సీనియర్, సబ్ జూనియర్ కేటగిరిలలో పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ప్రతినిధి గోవర్ధన్, చంద్రశేఖర్, దుర్గేష్, నాగేష్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు సహకారం అందిస్తాం



కబడ్డీ ప్లేయర్స్‌కు జెర్సీలను అందించిన శ్యాంసుందర్‌రెడ్డి

మణికొండ: రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు సహకారం అందిస్తామని గంగిడి వెంకట్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు.

శనివారం కబడ్డీ క్రీడాకారులకు టీషర్టులు, జెర్సీలను శ్యాంసుందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహిస్తే మన రాష్ట్రం, దేశానికి గుర్తింపు తీసుకొస్తారన్నారు. అత్యధిక మందికి ప్రోత్సాహం లేకపోవడంతో క్రీడలను మధ్యలోనే ఆపేస్తున్నారని, అలాంటి వారికి తమ ట్రస్ట్ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కోకాపేట కౌన్సిలర్ జి.శివారెడ్డి, నాయకులు ఆర్.విశ్వనాథ్, ఆర్.సునీల్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో బీజేపీ కార్నర్ మీటింగ్

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ అంబేడ్కర్ చౌరస్తాలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ వై.శ్రీధర్ అధ్యక్షతన ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ అసెంబ్లీ ప్రభారి జాతీయ యువమోర్చా కోశాధికారి సాయిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ.. బూత్‌స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు వి.జగదీష్, ఈ.శివకుమార్, ఎస్.అరుణ్‌కుమార్, కె.లక్ష్మణ్, సహశక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ఈ.వేణుగోపాల్, డివిజన్ అధ్యక్షుడు జి.బాబురావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.సదానంద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ యువమోర్చా కోశాధికారి సాయిప్రసాద్

కళలను భావి తరాలకు అందించాలి



చిత్రకారులతో మాజీ డీజీపీ అరవిందరావు

మణికొండ: మన సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగల విశిష్టతలను కళలు చాటి చెబుతాయని, వాటిని భావి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ అరవిందరావు అన్నారు. మణికొండ మున్సిపాలిటీ, సెక్రటేరియట్ కాలనీ కమ్యూనిటీహాల్‌లో గత రెండు రోజులుగా మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన శివోహం చిత్ర లేఖన పోటీలు శనివారం ముగిశాయి. ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. శివుడి రూపాలను వర్ణించడం కళాకారులకే సాధ్యమన్నారు. నాట్యం, చిత్రలేఖనం ద్వారా శివత్వాన్ని మరింత వ్యాప్తి చేయవచ్చన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన 23 మంది చిత్రకారులకు ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మనోహర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా చేసుకోవాలి

గోల్కొండ: పండగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని గోల్కొండ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసించే వారు శాంతిని కాంక్షించేవారని ఆయన అన్నారు. మొహర్రం, రంజాన్, బక్రీద్, వినాయక చవితి, మహా శివరాత్రి పండగల్లో హిందూ–ముస్లింల స్నేహబంధం చూడముచ్చటగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులు అక్బర్, ఆబిద్, వహీద్, మీర్జా ఎక్బాల్ అహ్మద్, ఎం.ఏబేగ్, షానవాజ్ ఖాన్ తదితరులున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT : AT : L.B. NAGAR
G.W.O.P. No. 14 of 2023

Between:
Sri.Chigurupati Nageswara Rao ...Petitioner
And
All Concerned ...Respondent
To,
All Concerned ...Respondent

NOTICE

Please take notice that the petitioner by name Sri.Chigurupati Nageswara Rao, who is the natural guardian and father of his minorsons viz., 1) Master Chigurupati Rithvik Sai, S/o. Sri.Chigurupati Nageswara Rao, minor aged about 15 years, Occ: Student & 2) Master Chigurupati Prathik Surya, S/o.Sri. Chigurupati Nageswara Rao, minor aged about 12 years, Occ: Student, has filed the above said case against the respondent herein for permission to alienate the minors' share over the schedule 'A' to 'D' properties, i.e., a) all that the plot bearing No.S-25, in Sy.Nos. 257 & 258, admeasuring 500 Sq.yards, and b) all that the plot bearing No.S-39, in Sy.Nos.257 & 258, admeasuring 500 Sq.yards, both are situated at Manchirevula Village & G.P. (erstwhile Rajendranagar Mandal), presently comes under the Gandipet Mandal, Ranga Reddy District; and also c) all that the part of land in plot bearing No.49, admeasuring 303.00 Sq.yards, in Sy. Nos. 63, 64 & 65, and d) all that the part of land in plot bearing No.61, admeasuring 303.00 Sq.yards, in Sy.Nos.63, 64 & 65, both are situated at Mohabbath Nagar, Thummaloor Grampanchayat, Maheswaram Mandal, Ranga Reddy District; vide G.W.O.P.No.14 of 2023 on the file of the Hon'ble Principal District Judge, Ranga Reddy District, at L.B.Nagar. and the above said G.W.O.P.No.14 of 2023 is posted on 15-03-2023 at 10-30 A.M. for submitting the objections from all concerned i.e., the third parties if any and also they can appear either in person or through an advocate before the said Hon'ble Court. If you fail to appear before the above said Hon'ble Court on that day the case will be decided on merits in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- **M/s. M. Prabhakar Rao, T.M.Shanti Kumar,** Advocates, Counsel for the Petitioner
Gandhinagar, Hyderabad-80.
Ph.No.9848067569